# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


సంపుటి: 3 | సంచిక: 346 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 12 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## యూట్యూబర్లకు కష్టకాలం... మానిటైజేషన్ వాచ్‌టైమ్‌ను పెంపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

కొత్త యూట్యూబర్లకు కష్టకాలం వచ్చింది. మానిటైజేషన్‌కు అవసరమైన వాచ్‌టైమ్‌ను ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం యూట్యూబ్ రెట్టింపు చేసింది. క్రియేటర్లు వీడియోల ద్వారా డబ్బు సంపాదించడానికి వీలు కల్పించే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో చేపట్టిన మార్పుల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు యూట్యూబ్ బ్లాగ్‌పోస్ట్ వెల్లడించింది. ఇంతకు ముందు డబ్బు సంపాదించాలంటే కంటెంట్ క్రియేటర్లు గత 365 రోజుల్లో 4 వేల వాచ్ అవర్స్ లేదా 10 మిలియన్ షార్ట్స్ వ్యూస్ ఉండాలి. అయితే.. కొత్త నిబంధనల ప్రకారం గత 365 రోజుల్లో 8,000 క్వాలిఫైడ్ వాచ్ అవర్స్ లేదా గత 90 రోజుల్లో 20 మిలియన్ల షార్ట్స్ వీక్షణలు ఉండాలి. 1,000 మంది సబ్‌స్క్రైబర్‌లు ఉండాలనే నియమంలో మాత్రం ఎటువంటి మార్పు లేదని తెలిపింది. అయితే ఇప్పటికే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్ లో ఉన్న క్రియేటర్లపై ఈ ప్రభావం ఉండబోదని పేర్కొంది. ప్రోగ్రామ్‌లో ఇప్పటికే 3 మిలియన్లకు పైగా కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. ఈ నిబంధనలు 2027 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు యూట్యూబ్ వెల్లడించింది. యూట్యూబ్ షార్ట్స్ ద్వారా వచ్చే ..మిగతా 2లో




## డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ

# గ్లోబల్ సమ్మిట్!

### పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికల తయారు

### ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి సమీక్ష



**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. వచ్చే డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, ప్రపంచస్థాయి పారిశ్రామిక సదస్సులను తలపించేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. వచ్చే డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, ప్రపంచస్థాయి పారిశ్రామిక సదస్సులను తలపించేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమై :**

సమ్మిట్ ఏర్పాట్లు, పెట్టుబడుల ఆకర్షణకు అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సంస్థలకు సమర్థంగా వివరించేలా సదస్సు కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్‌సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులను రాబట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

అదే సమయంలో వివిధ రంగాల్లో విశేష సేవలు ..మిగతా 2లో

## రద్దీకి తగ్గట్లుగా

# కొత్త కోచ్‌ల కొనుగోలు

### ఓల్డ్ సిటీ పనుల్లో వేగం

### మెట్రో రైలుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

### డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ చర్చ



**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్‌పై ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మెట్రో రైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. మెట్రో రైల్‌కు అదనపు బోగీలు : ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్‌లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని చెప్పారు. మెట్రో విస్తరణకు కోసం పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రోజురోజుకు పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్‌కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. మెట్రో రైల్ కోచ్‌లను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ..మిగతా 2లో

## 3.43 కోట్ల మందికి... 'స్మార్ట్' ఆహార భద్రత

### ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### 1.06 కోట్ల కార్డులు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో..




## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్'

### మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయు

2లో..





## రేవంత్ షెల్ కంపెనీల బండారం

# త్వరలోనే బయటపెడతాం

2లో..

### సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ

### టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ

### కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి


### రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి: కేటీఆర్ సంచలన ఆరోపణలు

## కోకాపేటలో

# ట్రంప్ టవర్స్

### 65 అంతస్తులు, పెంట్ హౌస్ ధర రూ.62 కోట్లు

2లో..




### 65 అంతస్తులు, పెంట్ హౌస్ ధర రూ.62 కోట్లు


### హైదరాబాద్‌లో 65 అంతస్తులతో రెండు ట్రంప్ టవర్ల నిర్మాణం

### ఇప్పటికే ట్రంప్ టవర్లకు రెరా అనుమతులు

### మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామన్న ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ

# రేవంత్ షెల్ కంపెనీల బండారం త్వరలోనే బయటపెడతాం

**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన



లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

# కోకాపేటలో ట్రంప్ టవర్స్

**65 అంతస్తులు,**
**పెంట్ హౌస్ ధర రూ.62 కోట్లు**

**హైదరాబాద్‌లో 65 అంతస్తులతో రెండు ట్రంప్ టవర్ల నిర్మాణం - ఇప్పటికే ట్రంప్ టవర్లకు రెరా అనుమతులు - మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామన్న ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ**

**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్‌లో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతోంది. కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు కానున్నాయి. ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం జరగనుంది. అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి. ట్రంప్ టవర్స్‌కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది. తొలిసారిగా ట్రంప్ టవర్స్ : ఈ టవర్ల ఎత్తు 240 మీటర్లు ఉంటుంది. ఇవి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన టవర్లుగానూ, భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన ట్రంప్ టవర్లుగానూ నిలవనున్నాయి. దీనికి సంబంధించి త్వరలో జరిగే భూమి పూజకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబ



సభ్యులు హాజరుకానున్నారు. మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు వెల్లడించాయి. ముంబయికి చెందిన ట్రిబెకా డెవలపర్ ట్రంప్ బ్రాండ్‌తో నిర్మాణాలు చేపడుతోంది. ట్రంప్ టవర్స్ పేరుతో దేశంలో ఇప్పటికే 8 ప్రాజెక్టులు ప్రకటించింది. పుణె, ముంబయి, కోల్‌కతా, గురుగ్రామ్‌లో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసింది. దక్షిణ భారతంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్‌ను నిర్మించబోతోంది.

ఒక పెంట్ హౌస్ రూ.62 కోట్లు : హైదరాబాద్‌లో ఒక ప్రాజెక్ట్ చేపట్టాలని తాము ఎప్పటి నుంచో అనుకుంటున్నామని, అది ఇప్పటికి సాకారమవుతోందని ట్రిబెకా డెవలపర్ వ్యవస్థాపకుడు కల్పేశ్ మెహతా పేర్కొన్నారు. భూమి ధర మినహాయిస్తే ఈ ప్రాజెక్ట్‌కు రూ.1700 - 1800 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. విక్రయం ద్వారా రూ.3500 కోట్ల నుంచి రూ.4200 కోట్ల మేర ఆదాయం సమకూరొచ్చని పేర్కొన్నారు. ఇందులో పెంట్ హౌస్‌ను గరిష్ఠంగా రూ.62 కోట్లకు విక్రయించినట్లు వెల్లడించారు.

"ఈ ప్రాజెక్టుపై మేం చాలా ఉత్సాహంగా ఉన్నాం. భారత్‌లోని ట్రంప్ ప్రాజెక్టుల్లో ఇది అతి పెద్దది. పొడవైనది. దక్షిణ భారత్‌లో అతి పొడవైన భవనం కూడా ఇదే. 2 వారాల క్రితమే రెరా నుంచి అనుమతులు పొందాం. మేం అధికారికంగా అమ్మకాలు ప్రారంభించలేదు. కానీ, డిమాండ్ చూసి మాకు ఆశ్చర్యంగా ఉంది. 250 కోట్ల విలువైన 8 పెంట్‌హౌజ్‌లు అమ్మకాలు జరిగినట్లు మా సేల్స్ టీం చెప్పింది. ఇది చూస్తుంటే ఈ ప్రాజెక్టు విజయవంతమైనట్లు అనిపిస్తోంది" - కల్పేష్ మెహతా, ట్రిబెకా డెవలపర్స్ ఎండీ

"ఈ ప్రాజెక్టు మొత్తం నాలుగు ఎకరాల్లో చేస్తున్నాం. 22 లక్షల స్క్వేర్ ఫీట్ ఇది. మొత్తం 65 అంతస్తుల్లో 450 ఫ్లాట్లు ఉంటాయి. పైకి వెళ్లేకొద్ది సైజ్ పెరుగుతుంది. కొన్ని పెంట్ హౌస్‌లు 12 వేల నుంచి 30 వేల స్క్వేర్ ఫీట్ ఉంటుంది. 30 వేల స్క్వేర్ ఫీట్ పెంట్ హౌస్‌ను ఒక ఫ్యామిలీ రూ.62 కోట్లకు కొన్నది. రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లకు అపార్ట్మెంట్ అమ్మే స్థాయికి హైదరాబాద్ వచ్చింది" - నర్సిరెడ్డి, ఐరా రియాల్టీ ఎండీ

# జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్'

**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**



గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత పాల్గొన్నారు.

# రద్దీకి తగ్గట్లుగా కొత్త కోచ్‌ల కొనుగోలు

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు.గ్లోబల్ సమ్మిట్‌పై అధికారులతో చర్చ : మెట్రో రెండో ఫేజ్‌లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్ల కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిసెంబర్‌లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై కూడా అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం నిర్వహించిన సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. సమావేశంలో సీఎం సలహాదారు రామకృష్ణరావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు ఎన్వీఎస్ రెడ్డి, సర్ఫరాజ్ అహ్మద్, అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 3.43 కోట్ల మందికి... 'స్మార్ట్' ఆహార భద్రత

**హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**



ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్దిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్దిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్దిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్దిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు.

ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్దిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్దిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్దిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్దిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు3.43 కోట్ల లబ్దిదారులుఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక, సోషల్ మీడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



# యూట్యూబర్లకు కష్టకాలం... మానిటైజేషన్ వాచ్‌టైమ్‌ను పెంపు

మొదటి పేజీ తరువాయి...

ఆదాయం కోసం కూడా ఈ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం కొత్త నిబంధన ప్రవేశపెట్టింది. షార్ట్స్‌పై వచ్చే ప్రకటనలు, సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచుకోవడానికి అర్హత పొందాలంటే క్రియేటర్లు 90రోజుల వ్యవధిలో 10 మిలియన్ల షార్ట్స్ వ్యూస్ కలిగి ఉండాలి. ఈ నిబంధన కొత్త క్రియోటర్లతో పాటు ఇప్పటికే ఉన్నవారికి కూడా వర్తిస్తుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1నుంచి ఇది అమల్లోకి వస్తుంది. యూట్యూబ్ ప్రీమియం అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు ఈ ప్లాట్‌ఫామ్ ప్రీమియం లైట్ సేవలను విస్తరించింది. ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా అందులోని కంటెంట్‌ను నిరంతరాయంగా చూడొచ్చు. ప్రీమియం లైట్ సేవలు భారత్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. దీని ధర నెలకు రూ.89 కాగా, స్టాండర్డ్ ప్లాన్ ధర రూ. 149. దీనివల్ల క్రియేటర్లు అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని పేర్కొంది. యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రొగ్రామ్‌లో 2018 తర్వాత తొలిసారిగా భారీ మార్పులు చేయనున్నట్లు యూట్యూబ్ ప్రకటించింది. ప్లాట్ ఫామ్‌లో క్రియేటర్ల సంఖ్య భారీగా పెరుగుతుండ టంతో తో మానిటైజేషన్ నిబంధనలను కంపెనీ మరింత కఠినతరం చేసింది. షార్ట్స్, ప్రకటనలు, ప్రీమియం ఆదాయ భాగస్వామ్యానికి సంబంధించిన నిబంధనలను సవరించింది. యూట్యూబ్ షాపింగ్‌లో నిర్దిష్ట మైలురాళ్లు చేరిన వారికి బోనస్‌లు, బ్రాండ్ డీల్స్‌కు ప్రోత్సాహకాలు, ట్రెండింగ్ కంటెంట్ ప్రారంభించి అభివృద్ధి చేసే వారికి అదనపు ఆదాయ అవకాశాలు కల్పించనుంది. యూట్యూబ్ ప్రీమియం లైట్‌ను అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు విస్తరించనున్నారు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే నికర ఆదాయంలో 30 శాతం, ప్రీమియం లైట్ ద్వారా వచ్చే ఆదాయంలో 60 శాతం క్రియేటర్ల కోసం కేటాయిస్తారు.
సభ్యులు చూసే సమయం, వీడియోల వ్యూస్ ఆధారంగా ఈ మొత్తాన్ని క్రియేటర్లకు పంపిణీ చేస్తారు. లాంగ్ ఫార్మ్ వీడియోలకు 55 శాతం, షార్ట్స్‌కు 45 శాతం రెవెన్యూ షేర్ లభిస్తుంది. అయితే యూట్యూబ్‌లో కొత్తగా మానిటైజేషన్ పొందాలనుకునే వారికి ఈ నిబంధనలు కాస్త సవాలుతో కూడుకున్నవే. ఇప్పటి వరకు ఉన్నదాని కంటే రెట్టింపు వాచ్‌టైమ్ సాధించడం అంత సులభమైన పని కాదు. కాబట్టి కేవలం వైరల్ కంటెంట్‌పై ఆధారపడకుండా ఒరిజినల్ కంటెంట్‌ను ఇస్తూ వ్యూస్ సాధించగలిగితే క్రియేటర్లకు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుంది.

# డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్!

మొదటి పేజీ తరువాయి...

అందిస్తున్న ప్రముఖులను సన్మానించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ఆవిష్కర్తలు, సంస్థలకు గుర్తింపు ఇవ్వడం ద్వారా రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ విలువను మరింత పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

గతంలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ప్రపంచ, జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు. సుమారు 3,000 మంది ప్రముఖులు హాజరైన ఆ సదస్సులో పెట్టుబడులు, భవిష్యత్ అభివృద్ధి, తెలంగాణ రైజింగ్-2047 విజన్‌పై చర్చలు జరిగాయి.

ఈసారి గత సమ్మిట్‌ను మించి మరిన్ని పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చేలా ఫలితాలను సాధించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు వాస్తవ ప్రాజెక్టులుగా మారేలా ఫాలోఅప్ వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టడమే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యం

**పటాన్‌చెరు నియోజకవర్గ టియుడబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షుడిగా పత్తి నర్సింహ ఏకగ్రీవ ఎన్నిక**

**పటాన్ చెరు, ఆగస్టు 11 (నమస్తే ఉదయం):**



జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని టి యు డబ్ల్యూజె (ఐజేయు) పటాన్‌చెరు నియోజకవర్గ నూతన అధ్యక్షుడు పత్తి నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పత్తి నర్సింహను జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పత్తి నర్సింహ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అవకాశంగా భావిస్తున్నానన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తి గౌరవం, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.తన ఎన్నికకు సహకరించిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, ఉపాధ్యక్షులు పైసల్, జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులందరికీ పత్తి నర్సింహ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.నూతన అధ్యక్షుడిగా పత్తి నర్సింహ ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసి, వారి సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేయాలని ఆకాంక్షించారు.

# వర్షాకాలంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



రోడ్ల పై వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది



స్పెషల్ డ్రైవ్ కు సిద్ధంగా ఉన్న సిబ్బంది




తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పారిశుధ్య విభాగం సిబ్బంది

### జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం) :**

జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్ వీ కర్ణన్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని ఆరు సర్కిళ్లలో గల 29వార్డులలో మంగళవారం నుంచి ఈ నెల 21 వ తేదీ వరకు దశల వారీగా మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం పారిశుధ్య విభాగం లో 54 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను, 18.5 మెట్రిక్ టన్నుల సీ అండ్ డీ వ్యర్థాలను తొలగించటం జరిగిందన్నారు. పట్టించుకోకుండా వదిలివేయబడిన రెండు వాహానాల తరలించటానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. 52 గృహాలను స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణకు అనుసంధానం చేశామన్నారు. అక్రమంగా కన్ స్ట్రక్షన్ , డెమోలిషన్ ( సీ అండ్ డీ) వ్యర్థాలు డంప్ చేసిన వారికి జరిమానా విధించబడుతుందని అని హెచ్చరించటం జరిగిందన్నారు

ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జోన్ పరిధిలోని వార్డుల్లో టౌన్ ప్లానింగ్ విభాగం నందు 12- గేటెడ్ కమ్యూనిటీలు, హై-రైజ్ భవనాల్లో పిట్ హటరీల్స్ (నీటి నిల్వ/వర్షపు నీటి పారుదల గుంతలు) సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశంపై సర్వే నిర్వహించబడిందన్నారు .రెసిడెన్షియల్ భవనాల సర్వే పూర్తి చేయటం, ఇంజినీరింగ్ విభాగం నందు రోడ్డు పైన గల 29 గుంతలని పూడ్చటం, 28 ఇంకుడు గుంతలని శుభ్రం చేయటం, 1.5 మెట్రిక్ టన్నుల సిల్ట్/ఫ్లోటింగ్ మెటీరియల్ను తొలగించటం జరిగిందన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు . ఇందులో భాగంగా 3109 గృహల నందు యాంటి లార్వా ఆపరేషన్ స్ కార్యకలాపాలు, 12 ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించడంజరిగిందన్నారు. 6 ప్రదేశాలలో ఐ ఈ సీ కార్యక్రమాలు చేపట్టడం, 11 విధి కుక్కలను పట్టు కోవటం, 13 కుక్కలకు వ్యాక్సినేషన్ చేయటం, 14 కుక్కలను షెల్టర్ హటరీమ్స్ కు తరలించటం జరిగిందన్నారు

ఖజణ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగం నందు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో 93 మంది సభ్యులు పాల్గొన్నారు. 795 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ పూర్తి చేయటం జరిగిందన్నారు . అర్బన్ బయోడైవర్సిటీ డిపార్ట్ మెంట్ నందు రాజేంద్రనగర్ జోన్ పరిధిలో 5.5 మెట్రిక్ టన్నుల కత్తిరించిన చెట్ల కొమ్మలను తొలగించటం, పార్కుల నుంచి 1.5 మెట్రిక్ టన్నుల పొడి/తడి వ్యర్థాలను తరలించారన్నారు.

సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించి ప్రత్యేక డ్రైవ్ ను విజయవంతం చేయాలని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.



## హర్ ఘర్ తిరంగా ర్యాలీకి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలి

**రాజేంద్రనగర్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

ఈనెల 13న రాజేంద్రనగర్ డివిజన్లో బిజెపి తలపెట్టిన ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారు. మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లిలోని డివిజన్ పార్టీ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణపై సమావేశమయ్యారు. ఈ సమావేశానికి హర్ ఘర్ తిరంగా కన్వీనర్ సదాల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమైన ఈ కార్యక్రమంలో బిజెపి గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్ , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు , ఎస్ ఐ ఆర్ జోనల్ ఇంచార్జ్ కె. సోల్కర్ రెడ్డి , రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు బాబు రావు , ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆగస్టు 13వ తేదీన ఉదయం 9:30 గంటలకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కొనసాగుతుందన్నారూ .ఆగస్టు 13వ తేదీన ఉదయం 9:30 గంటలకు శివరాంపల్లి పిల్లర్ నంబర్ 294 నుండి ఆరాంఘర్ చౌరస్తా వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత ,దేశభక్తి కలిగిన ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## రాజేంద్రనగర్ జోన్ టౌన్ ప్లానింగ్ సీపీగా సాంబయ్య

**బుద్వేల్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం) :**



రాజేంద్రనగర్ జోన్ టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ గా సాంబయ్య నియమితులయ్యారు. ఈ మెరకు ఆయన మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకు ముందు గోల్కొండ జోన్ సిపిగా విధులు నిర్వహిస్తున్న ఈయనకు వారం రోజుల క్రితమె రాజేంద్రనగర్ జోనల్ కు బదిలీ చేశారు. కాగా ఎస్ ఐ ఆర్ కారణంగా ఈ నెల 10 వరకు ఎక్కడి వాళ్ళు అక్కడే విధులు నిర్వహించాలని కమీషనర్ ఆదేశించారు. దీంతో బదిలీలు జరిగిన అధికారులు ఎస్ ఐ ఆర్ కారణంగా పోస్టింగ్ తీసుకోలేదు. సోమవారం తో ఎస్ ఐ ఆర్ ముగియటంతో బదిలీలు జరిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం పోస్టింగ్ తీసుకున్నారు. ఇందులో బాగంగానే సాంబయ్య జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని కలిసి రాజేంద్రనగర్ జోనల్ సిపి గా చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా సిపి సాంబయ్య మాట్లాడుతూ... ప్లానింగ్ ప్రకారమే ఇళ్ళ నిర్మాణం చేపట్టేలా నిర్మాణ దారులలో అవేర్ నెస్ వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.




రాజేంద్రనగర్ లోని ఈదమ్మ, భూ లక్ష్మమ్మ అమ్మవార్లు

## నేడు ఓడి బియ్యంతో అన్నదానం

**బుద్వేల్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం):**

రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీపీఆర్ చౌరస్తా లో గల ఈదమ్మ, భూ లక్ష్మమ్మ దేవాలయంలో ఈ నెల 12న మద్యాహ్నం 12:30 గంటల నుంచి ఓడి బియ్యం తో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ ప్రతినిధులు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు.



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసిన ప్లెజెంట్ పార్కు కాలనీ వాసులు

## రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : జోనల్ కమిషనర్

**బుద్వేల్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

హైదర్గూడ ప్లెజంట్ పార్కు కాలనీ లో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతు మంగళవారం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు. కాలనీలో రోడ్లు వేయాలని, అనుమతి లేకుండ వెలసిన కారు షెడ్డును తొలగించాలని కోరారు. అందుకు సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్లెజంట్ పార్కు కాలనీ లో అన్ని అభివృద్ధి పనులను దశలవారిగా చేపడతామన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిఇలోని ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ : రాజేంద్రనగర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందులో బాగంగా ఆరాంఘర్ చౌరస్తా లో స్కైవే అభివృద్ధి చేయడానికి ప్రతిపాధనలను పంపించడం జరిగిందన్నారు. ఆరెమైసమ్మ దేవాలయం వద్ద, జూపార్కు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రక్షాపురం లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఆరాంఘర్ నుంచి అతా పూర్ బ్రిడ్జి వరకు, అత్తాపూర్ బ్రిడ్జి నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు సర్వీస్ రోడ్లను బాగు చేసి గ్రిల్స్ ఏర్పాటు చేసి పాదచారులు నడవడానికి ఇబ్బందులు లేకుండ జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

# లక్ష కొట్టు...అదనపు అంతస్తు కట్టు అంటున్న అధికారుల వైనం

### అక్రమ నిర్మాణాలకు అడ్డగాఎల్లమ్మ బండ


### ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మతులబు ఏంటి...?


### ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం

### అక్రమ సంపాదన ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు

### జిహెచ్ఎంసి అధికారులే అండగా ఉన్నారని బహిరంగంగా చెప్పుకుంటున్న అక్రమ నిర్మాణదారుడు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (నమస్తే ఉదయం)**





ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో జిహెచ్ఎంసి నుండి ఇలాంటి అనుమతులు పొందకుండా బహుళ అంతస్తుల నిర్మాణం అక్రమంగా చేపడుతున్నారు. అక్రమ నిర్మాణదారున్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఏకంగా అధికారులే అమ్యామ్యాలు తీసుకొని అండగా నిలుస్తున్నారని బహిరంగంగా చెప్పుకుంటున్నాడు. ఇరుకు సందులో కమర్షియల్, జి ప్లస్ ఫోర్ అంతస్తులు నిర్మిస్తే జరగరానిది ఏదైనా జరుగుతే బాధ్యులు ఎవరు అని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.? అక్రమ నిర్మాణదారుడు అధికారులే అండగా నిలుస్తున్నారని చెప్పడం... అధికారులు ఏ తరహాలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థమవుతుందని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు..?**

అక్రమ నిర్మాణాన్ని అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే సూత్రధారులుగా వ్యవహరిస్తూ నడిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనపు అంతస్తుకు ఇంత అని వసూలు చేస్తూ అక్రమాలను సక్రమంగా మారుస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుతున్నా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

**టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదు**

ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఈ అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు సెక్షన్ అధికారులు నెలనెలా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆల్విన్ కాలనీ, ఎల్లమ్మ బండ, రాజీవ్ గాంధీ నగర్, పీజేఆర్ నగర్ లో అనుమతులకు మించి ఇస్తారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. గల్లీలో సైతం అనుమతులు లేని కట్టడాలు వెలుస్తున్న తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన వారే లంచాలకు అలవాటు పడి కనీసం అటువైపు చూడకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవన, కమర్షియల్ నిర్మాణదారులు అడ్డు అదుపు లేకుండా తమ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. ఈ అక్రమలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం మోద్దు నిద్ర నటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూ మంత్రంగా నోటీసులు**

ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అక్రమ నిర్మాణ దారుల వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ తూతూ మంత్రంగా వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, ఆ తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పెంచి పోషించడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగిస్తూ కోట్లు గడిస్తున్నారు అని స్థానికులు ఆరాపించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం రాజకీయ నాయకులు కనుసన్నల్లో పనిచేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

**ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం**

అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసి విసిగిపోయిన స్థానిక ప్రజలు ప్రజా పాలనలోనూ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమ గోడు వినేవారు లేరా అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ప్రజా పాలన పేరుతో ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని భావించినా... క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వస్తాను పలుకుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రజాక్షేత్రంలో పర్యటించాలి కానీ, రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పిదప సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.




## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి: డిపో మేనేజర్ కృష్ణారెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 11(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ఔట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, కనీసం 18 నెలల హెవీ వెహికిల్ డ్రైవింగ్ అనుభవం కల్గి ఉండాలి. లైసెన్స్ సంబంధించి ఆర్టిఏ క్లియరెన్స్ ఉండాలి. పదవ తరగతి పాసై ఉండాలన్నారు. అర్హులైన పురుష అభ్యర్థులు రెండు పాస్పోర్టు సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు, ఇతర ధ్రువ పత్రాలతో తమ ధరఖాస్తు లను రాజేంద్రనగర్ డిపోలో ఉదయం ఏదిన్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈనెల అనగా ఈనెల 20వ తేదీ లోపు అందజేయాలని డిపో మేనేజర్ కృష్ణారెడ్డి సూచించారు.

## రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మిగిలింది 3,88,278 మంది ఓటర్లే

**బుద్వేల్, ఆగస్టు 11 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 6,35,283 మంది ఓటర్లుండగా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పూర్తయిన తర్వాత మంగళవారం నాటికి వారి సంఖ్య కేవలం 3,88,278 కి తగ్గిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిసే షన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ లెక్కల ప్రకారం మరణించిన వారు, ఇతర ప్రాం తాలలో తమ ఓటు ను నమోదు చేసుకున్న వారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, చిరునామాలలో లేని ఓటర్ల సంఖ్య 2,47,005 మంది అని తేలిందన్నారు. నియోజకవర్గంలో 14,824 మంది ఓటర్లు మరణించారని లెక్కలు చెబుతున్నాయన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓటర్లు 1,32, 063 మంది అని, ఇతర నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన వారు 14,269 మంది ఉన్నారన్నారు. చిరునామాలలో లేని వారి సంఖ్య 83,491 మంది గా ఉన్నారన్నారు.

# పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి కరెంటు కష్టాలపై ఎమ్మెల్యే సీరియస్

విద్యుత్ సమస్యపై అధికారుల తీరుపై ఆగ్రహం

జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

తక్షణమే 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

నిధులు విడుదలైన వెంటనే వైరింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశం

త్వరలో ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం



**పటాన్ చెరు, ఆగస్టు 11 (నమస్తే ఉదయం):**

పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విద్యుత్ సమస్యలు తలెత్తి రోగులు ఇబ్బందులు పడుతున్న ఘటనపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్, వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులతో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు జనరేటర్ పనిచేయకపోవడం వల్ల రోగులు, వారి సహాయకులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఆయన అధికారులను ఆరా తీశారు.

"ఆసుపత్రిలో విద్యుత్ సమస్య తలెత్తినా, జనరేటర్ పనిచేయకపోయినా ఈ విషయం నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు?" అంటూ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించే సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటం, ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన జనరేటర్ కూడా పనిచేయకపోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి మొత్తం విద్యుత్ వైరింగ్‌ను మార్చేందుకు సుమారు రూ.4 లక్షలు అవసరమవుతాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి ఆసుపత్రి వైరింగ్ పనుల కోసం అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, ఆసుపత్రిలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కరోనా మహమ్మారి సమయంలో సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అత్యవసర సమయాల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించేందుకు జనరేటర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించేందుకు త్వరలోనే ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం, నాణ్యమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



## జూరాలకు మళ్లీ పెరిగిన వరద

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(నమస్తే ఉదయం)**

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం మళ్లీ పెరిగింది. జూరాలకు నీటి ప్రవాహం తగ్గడంతో ఆదివారం గేట్లు మూసివేయగా.. సోమవారం రాత్రి నుంచి జూరాలకు వరద ప్రవాహం మళ్లీ పెరిగింది. దీంతో మంగళవారం ఉదయం పీజేపీ అధికారులు 2 గేట్లు తెరిచారు. మధ్యాహ్నం నుంచి వరద ప్రవాహం పెరగడంతో మరో 6 గేట్లు తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అదే విధంగా కర్ణాటక జలాశయాలు ఇప్పటికే పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకోగ ఎగువ నుంచి జూరాల ప్రాజెక్టుకు 50,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో అధికారులు ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి దిగువకు 32,312క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 317.89 మీటర్లు. ప్రస్తుతం 328.10 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్టంగా 9.657 టీఎంసీలకు గాను 8.396 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. అదేవిధంగా 6 యూనిట్లలో విద్యుదుత్పత్తి కోసం 40,537 క్యూసెక్కులు వదులుతుండగా..మొత్తంగా జూరాల నుంచి 77746 క్యూసెక్కుల ఔట్ ఫ్లో గా నమోదైంది.

## గ్రామ పంచాయతీలలో అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు.

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(నమస్తే ఉదయం)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1;00 గంట వరకు మాత్రమే విధులలో ఉంటున్నారని ఫిర్యాదులు వచ్చాయి. కావున విధి నిర్వహణ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం గద్వాల మండలంలోని ఈడిగోని పల్లి గ్రామ పంచాయతీని, ధరూర్ మండలంలోని ఎల్మలోని పల్లి గ్రామ పంచాయతీలను మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. తనిఖీ సమయంలో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో అందుబాటులో లేనట్లు నిర్ధారించడం జరిగినది. ఈ విషయంపై గద్వాల , ధరూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శుల ముందస్తు అనుమతి తీసుకుని విధుల నుంచి వెళ్లారా అని వివరణ కోరగా, ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా విధులకు గైర్హాజరు అయినట్లు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.



## రోడ్లపైనే పశువులు

ప్రమాదాల బారిన ప్రజలు .. పట్టించుకోని అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు11(నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణంలో పశువులను రోడ్లపై యథేచ్ఛగా వదిలివేస్తుం డడం తో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పశువుల యజమానులు వాటిని పట్టించుకోక పోవడంతో రాత్రివేళల్లో సైతం రోడ్లపైనే సేదతీరుతున్నాయి. దీంతో రాత్రి వేళల్లో ప్రయాణం సాగించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గద్వాల పట్టణంలోని భీంనగర్,కొత్త బస్టాండ్, పాతబస్టాండ్ రొడ్ల పై, పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో రోడ్లపై వెళుతున్న వాహనాలకు ఆవులు, ఎద్దులు అడ్డుగా రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలను రోడ్లపై వదిలేసిన పశువుల యజమానులకు గతంలో మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించినప్పటికీ వారిలో ఎలాంటి మార్పు లేదు. అధిక సంఖ్యలో పశువులు రోడ్లపై తిరుగుతుండడంతో పలు సందర్భాల్లో చిన్నపాటి ప్రమాదాలూ చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మూగజీవాల యజమానులు పశువులు రోడ్లపై తిరగకుండా చూసుకునేలా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## కొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో అకతాయిల భీభత్సం

బీరువాల ధ్వంసం

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(నమస్తే ఉదయం)**

గద్వాల మండలం కొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు భీభత్సం సృష్టించారు. పాఠశాలకు వరుస సెలవులు ఉండటాన్ని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు ఈ దారుణానికి ఒడిగట్టారు. పాఠశాల ఆఫీస్ గది తలుపుల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, అక్కడ ఉన్న బీరువాలను ధ్వంసం చేశారు. మంగళవారం పాఠశాల పునఃప్రారంభం కావడంతో విధులకు హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, ఉపాధ్యాయులు ఆఫీస్ గది తలుపులు, బీరువాలు పగిలి ఉండటం చూసి ఆందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయులు గద్వాల రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలాని పరిశీలించారు. పాఠశాలలో ఎలాంటి వస్తువులు అపహరణకు గురికాలేదని నిర్ధారించుకున్నారు. పాఠశాలకు సెలవు దినం ఉండటంతో తాగుబోతుల పనా లేక దొంగల పనా అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.ద



## మీరు బుల్లెట్ ప్రూఫ్ కార్లలో తిరగాలా? మా పల్లె పిల్లలు మైళ్ళ దూరం నడవాలా?

**గద్వాల జిల్లా ప్రతినిధి (కేటి దొడ్డి),ఆగస్టు11(నమస్తే ఉదయం)**

కేటీ దొడ్డి మండలంలోని గద్వాల రాయచూరు ప్రాధాన రహదారిపై విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్ యువ నాయకుడు గాజుల కృష్ణ రెడ్డి రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ తీరును ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తెలంగాణలో "ప్రజా పాలన" అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వైపు ఉండాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక రక్షణ, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కేటాయించారు కానీ మా విద్యార్థులకు బస్సు ఎందుకు వేయడం లేదు పాలకుల కుటుంబాల భద్రతకు ఇచ్చే ప్రాధాన్యత, రాష్ట్ర భవిష్యత్తు అయిన పేద విద్యార్థుల కనీస అవసరాలపై ఎందుకు చూపడం లేదు నిత్య నరకంగా మారిన విద్యార్థుల బస్సు ప్రయాణం కొండాపురం , వెంకటాపురం, ఇరికిచేడు, పాగుంట, తాండ,గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు లేదు గద్వాల్ రాయచూర్ లైన్ కు నడిచే బస్సుల్లో ఫుట్‌బోర్డ్ పై అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, బస్సుల వెనుక వేలాడుతూ విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు కొండాపూర్ స్టేజ్ పై గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడటం వల్ల చదువు పాడవుతోంది ఆవేదన వ్యక్తం చేశారు పాలకులకు విజ్ఞప్తి నాయకుల కుటుంబాల రక్షణ ముఖ్యం కాదనలేం, కానీ మండుటెండల్లో, వానల్లో నడుస్తూ.. బస్సుల కొరతతో చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థుల రక్షణ, భద్రత ప్రభుత్వానికి పట్టదా? అన్నారు ముఖ్యమంత్రి , రవాణా శాఖ మంత్రి వెంటనే స్పందించి ఇరికిచేడు నుండి గద్వాల వెళ్లే విద్యార్థుల కొత్త బస్సులను కేటాయించాలి డిమాండ్ చేశారు ప్రతి పేద విద్యార్థి సురక్షితంగా విద్యాసంస్థకు చేరుకునేలా ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి సూచించారు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల పిల్లలు బస్సుల్లేక ఇబ్బంది పడుతుంటే.. పాలకుల ఇళ్లలో విలాసవంతమైన వాహనాలు తిరగడం ప్రజాస్వామ్యానికి అందం కాదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల బస్సు సౌకర్యాలను మెరుగుపరచాలి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు



## దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలి

సార్వత్రిక విద్యతో ఉన్నత చదువులకు అవకాశం:

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు11(నమస్తే ఉదయం)**

చదువును మధ్యలో ఆపేసిన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య విధానం ద్వారా తిరిగి చదువుకునే అవకాశాన్ని కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్ సి, ఇంటర్ లో ప్రవేశాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఎస్ఎస్ సి లో చేరేందుకు ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండిన వారు అర్హులని, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదన్నారు. ఇంటర్ కు సంబంధించి ఆగస్టు 31 నాటికి 15 సంవత్సరాల వయస్సు నుండి ఉండాలన్నారు. గుర్తింపు పొందిన బోర్డు నుండి పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని లేదా ఇతర బోర్డులలో ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా అర్హులని తెలిపారు. రెండింటికి గరిష్ట వయో పరిమితి లేదన్నారు. టాస్ ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులు వివిధ విశ్వవిద్యాలయాల ద్వారా ఉన్నత చదువులకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి గల వారందరూ మరిన్ని వివరాలకు తమ సమీపంలోని దూర విద్య కేంద్రం సమన్వయకర్తను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సంబంధిత వెబ్సైట్ ద్వారా ఈనెల 17వ తేదీలోగా, జరిమానాతో ఈనెల 29వ తేదీ వరకు ఆన్లైన్లో ప్రవేశాలు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, టాస్ జిల్లా కోఆర్డినేటర్ సునీతమ్మ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## గట్టు ఎంఅర్ఓ ఆపీస్‌లో మీ సేవా నిర్వాహకులదే రాజ్యం

స్లాట్ బుక్ చేసినప్పటి నుంచి రిజిస్ట్రేషన్ వరకు అంతా మీ సేవా నిర్వహకులలో కనుసన్నాలలో రిజిస్ట్రేషన్‌లు

రాత్రి వరకు కొనసాగుతున్న రిజిస్ట్రేషన్‌లు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు11 ( నమస్తే ఉదయం)**

తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో మీ సేవ కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కు గట్టు మండలం తహసీల్దార్ కార్యాలయాల్లో మీసేవ నిర్వాహకులు, ప్రైవేట్ ఆపరేటర్లు చక్రం తిప్పడం వల్ల సామాన్య ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు, భూమి రికార్డుల సేవల్లో తీవ్ర జాప్యం, అదనపు వసూళ్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన డిజిటల్ వ్యవస్థను ఆసరాగా చేసుకుని కొందరు మీ సేవా నిర్వాహకులు చక్రం తిప్పుతున్నారు.రైతులు, భూ యజమానులు స్లాట్ బుక్ చేసుకున్న సమయం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతీదీ మీ సేవా నిర్వాహకుల కనుసన్నల్లోనే జరుగుతుండటం గమనార్హం. సరైన పర్యవేక్షణ కొరవడటంతో ప్రభుత్వ ఉద్యోగుల ముందు వీరు సమాంతరంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. చేతులు మారితేనే పని సాధారణ రైతులు నేరుగా కార్యాలయానికి వస్తే పనులు కావడం లేదని, అదే మీ సేవా నిర్వాహకుల ద్వారా వస్తే క్షణాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అదనపు వసూళ్లు: స్లాట్లు ఖాళీగా లేవని నెపంతో అత్యవసర పనులు ఉన్న వారి నుంచి వేలాది రూపాయలు అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలోనే తిష్ఠ: తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోనే మీ సేవా ప్రతినిధులు తిష్ఠ వేసి, దళారుల్లా వ్యవహరిస్తూ అధికారుల పేరిట దందాలు నడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్మును దళారుల పాలు చేయలేక, అధికారుల వద్దకు వెళ్తే పనులు కాక సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**పాఠశాలకు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ మంజూరు**

పట్టణంలోని దౌదర్పల్లి ఉన్నత పాఠశాలకు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ మంజూరు అయినట్లు దౌదర్పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణం శివారులోని అనేక మంది విద్యార్థులు సువర్ణ అవకాశంగా భావించి పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ కొరకు దౌదర్పల్లి ఉన్నత పాఠశాలను సందర్శించాలని కోరారు. ఈ స్టడీ సెంటర్ మంజూరు విషయంలో సహకరించిన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ పూడూరు శివయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.